# యెహోవా దినం

'యెహోవా దినం' అనే పదం యెహోవా తన శత్రువలనందరినీ శిక్షించి తన పట్ల విశ్వాస్యత కనబరచినవారినందరినీ రక్షించే భవిష్యత్ సంఘటనను సూచిస్తుంది. పాత నిబంధనలో ప్రవక్తల గ్రంథాలు యెహోవా దినం గురించి ప్రస్తావించాయి అయితే, ఈ దినం దుష్టులు నిత్యశిక్షనూ విశ్వాసులు నిత్యజీవాన్ని పొందే అంతిమతీర్పును కాదు గానీ భవిష్యత్‌కాలంలో జరిగే ఏదైనా సాధారణమైన చారిత్రక సంఘటనను సూచిస్తుండవచ్చు అంతిమ తీర్పు జరిగే దినం క్రొత్త నిబంధనలో కన్పిస్తుంది.

యెహోవా తీర్పు దినాన్ని వివరించే అతి పాతదైన వాక్య భాగం బైబిల్లోని అమోసు గ్రంథంలో కన్పిస్తుంది (అమోసు 5:18-20). వాక్యభాగం. యితర ప్రవక్తల గ్రంథాల్లోని మరికొన్ని వాక్య భాగాలు యెహోవా దినం విష్కరమైన దినమనీ, ఆ దినాన యెహోవా దుష్టులను శిక్షిస్తాడనీ వివరిస్తాయి. దుష్టులు అంటే దేవుణ్ణి ఎరుగని అన్యజనులు గానీ (యెషయా 13:1-6: అమోను 1:3-2:3: ఓబద్యా వ. 15): ఇశ్రాయేలు ప్రజలు యూదా ప్రజలు గానీ (యెహెజ్కేలు 7: 2-13: యోవేలు 1:15): భూనివాసులు గానీ (యెషయా 2:12-21: జెఫన్యా 1:14-18) కావచ్చు . యెహోవా దినం నాడు సంభవించే శిక్ష శత్రుదాడి గానీ (యెషయా 10:5-12: హోషయా 10: 10-14). మిడతల దండు లాంటి ప్రకృతి విపత్తుగానీ (యోవేలు 1:4-7): అమోను 7:1,2). భూకంపాలు అంధకారం గానీ (యోవేలు 2:10: అమోను 8:9): క్షామం గానీ (యెహేజ్కేలు 5:13-16) కావచ్చు.

దేవుడు ఇశ్రాయేలు ప్రజలను యూదా ప్రజలను సమకూర్చి తన పట్ల నమ్మకంగా వున్న వారిని రక్షించే దినాన్ని యెహోవా దినమని పిలిచారు. అయితే, యిది శిక్ష అనంతరం జరిగే సంఘటన.ఉదాహరణకు. యెహోవా పట్ల నమ్మకంగా లేనందున వచ్చిన శిక్ష బబులోను చెర అని యెషయా యిర్మియా యెహెజ్కేలు ప్రవక్తలు హెచ్చరించారు. అయితే, యెహోవా వారిని క్షమించి, యెరూషలేంకు తిరిగి నడిపిస్తాడు. వీరు మరోసారి యితర దేశస్థులకు వెలుగుగా (మార్గదర్శకత్వంగా) వుంటారు (యెషయా 40:1-11:49:8-12): యిర్మియా 23: 7,8 యెహేజ్కేలు 37:15-23: అమోను 9:11-15 కూడ చూడండి). ప్రజలు తిరిగి సమకూడే ఈ కాలం నెమ్మదితో నిండిన కాలం. దావీదు వంశంలోనుంచి వచ్చిన అభిషిక్తుడైన రాజు పరిపాలించే కాలమిది (యెషయా 11:1-9: యిర్మియా 23:5,6).

దేవుని రక్షణ ప్రేమ ఆయన తీర్పే తీర్పు యిహలోక సంఘటనలకే పరిమితంకాదని పాత నిబంధనలోని కొన్ని వాక్యభాగాలు తెలియజేస్తున్నాయి. ఉదాహరణకు, దానియేలు ప్రవక్త

మృతులు తిరిగి లేచే సంఘటన గురించి మాట్లాడాడు. అప్పుడు కొందరు నిత్యజీవానికి, మరికొందరు నిత్యశిక్షకు మేల్కొంటారని దానియేలు చెబుతున్నాడు (దానియేలు 12:1-3). యోబు 19:25-27): యెషయా 26:19 కూడ చూడండి. పాత నిబంధన క్రొత్త నిబంధనలు మధ్యకాలమైన క్రీస్తు పూర్వం రెండో శతాబ్దానికి చెందిన రచనల్లోని ఈ వాక్యభాగాలు నూతన నిబంధనలో రాబోయే తీర్పు దినాన్ని వర్ణించే వాక్యభాగాలు ఆధారాలయ్యాయి.

రాబోయే విమర్శదినం గురించి (తీర్పుదినం) సువార్తలు కూడ ప్రస్తావిస్తున్నాయి (మత్తయి 10:15:12:36: లూకా 21:34,35). యెహోవా దినం తీవ్రమైన విపత్కర దినం అని పైన వివరించిన విధంగానే తీర్పు దినం గురించి యేసు కూడ యిలాగే మాట్లాడాడు. అయితే, యేసు పలికిన మాటలు మరో విషయాన్ని కూడ వెల్లడిచేస్తున్నాయి. రానున్న ఆపదకాలం యుగాంతానికి సూచన అనీ, మనుష్య కుమారుడు తిరిగివచ్చి తన వారినందరినీ తీసుకెళ్తాడని యేసు మాటలు తెలియజేస్తున్నాయి (మార్కు 13:24-27). . ప్రజలు తమ పొరుగువారికి సహాయం చేసేలా వారిని రాబోయే విమర్శదినం చైతన్యవంతులను చేస్తుందని యేసు బోధించిన ఉపమానం తెలియజేస్తుంది (మత్తయి 25:31-46).

అపొస్తలుడైన పౌలు తీర్పు దినాన్ని క్రీస్తు పునరాగమనంతో కలిపి చెబుతున్నాడు (1కొరింథీ 1:8: 5:5 ఫిలిప్పీ 1:6-11:2:16: 1థెస్స 5:2). దేవుడు దుష్టశక్తులన్నింటినీ కడమట్టుకు ఓడించే 'మహాదినం' గురించి ప్రకటన గ్రంథం కూడ తెలియజేస్తుంది (ప్రకటన16:14). తీర్పు సమయంలో మరణం అగ్ని గుండంలో పడవేయ బడుతుంది. జీవగ్రంథంలో పేర్లు లేనివారు కూడ అగ్నిగుండంలో పడద్రోయబడతారు. (ప్రకటన 20:14,15). అప్పుడు దేవుడు క్రొత్త ఆకాశాన్ని క్రొత్త భూమిని సృజిస్తాడు (ప్రకటన 21:1-7). అయితే. మనుషులు మరణించిన వెంటనే వారు తీర్పు పొందుతారని నూతన నిబంధనలోని కొన్ని వాక్య భాగాలు సూచిస్తున్నాంయి. (లూకా 16:19-24:24:39-43).